క్లుప్తంగా

అభినందన



బీమా నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన జేసీఎస్ కన్వీనర్‌ను గురువారం అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో అభినందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

నేడు 'వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం'

తలుపుల: మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అధికారులు పాల్గొనాలని ఆ పార్టీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సర్పంచ్ సుమియా కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: మండల పరిధిలోని ముదిగుబ్బ, దొరిగిల్లు, ఏబిపల్లి తండా, మర్తాడు, కొడవండ్లపల్లి, బూదనాంపల్లి, ఉప్పలపాడు సచివాలయ పరిధిలోని కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో గురువారం ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, సర్పంచులు శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, కుళ్లాయప్ప నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రాయుడు, మునిచంద్ర, వెంగళరెడ్డి, రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంతోషమే ముఖ్యం



కాటం చెరువులో గంగపూజ చేస్తున్న తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి

కనగానపల్లి: రైతులకు సాగు నీరందించి, వారిని సంతోషంగా ఉంచడమే ముఖ్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బాలేపాళ్యం సమీపంలో వెళ్తున్న హంద్రీనీవా కాలువ నుంచి సబ్ కెనాల్ ద్వారా కనగానపల్లి కాటం చెరువుకు గురువారం ఆయన నీరు విడుదల చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సొంత నిధులతో పిల్ల కాలువ మరమ్మతు చేయించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు కోరిక మేరకు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి గ్రామానికి వచ్చి చెరువుకు నీటిని విడుదల చేశారు. అనంతరం గంగపూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాసిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు కన్వీనర్ అమరనాథరెడ్డి, చిన్నపెద్దిరెడ్డి, రమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు కుట్టుమిషన్ల పంపిణీ



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న సత్యసాయి భక్తులు

పుట్టపర్తి టౌన్: పట్టణంలోని చిత్రావతి రోడ్డులో ఉన్న సాయిసదన్‌లో గురువారం 8 మంది నిరుపేద మహిళలకు అమెరికాలో నివాసం ఉంటున్న సత్యసాయి భక్తులు రిటైర్డ్ డాక్టర్ కట్టా ఆనంద్ కుమార్, వసంత కుమారి కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అనంతరం నారాయణ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సత్యసాయి సేవా స్ఫూర్తితో సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ నాగార్జున శెట్టి, అన్నాజీ రావ్, శివాని తదితరులు పాల్గొన్నారు.

బంకుకు నిప్పు

ముదిగుబ్బ: ముదిగుబ్బలోని రైల్వే గేటు సమీపంలో చాకలి వెంగముని ఇస్త్రీ బంకుకు బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. ఇస్త్రీ చేయడానికి ఇచ్చిన బట్టలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.50 వేల దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సమావేశానికి హాజరైన గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు

ధర్మవరం: త్వరలో జరగనున్న ఎన్నికలు పేదలు, పెత్తందార్లకు మధ్య సంగ్రామాన్ని తలపిస్తాయి. పేదల పక్షాన సీఎం జగనన్న నిలిస్తే పెత్తందార్లకు తోడుగా టీడీపీ చంద్రబాబు అండ్ కో మద్దతు నిస్తాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై ధర్మవరం మండల, పట్టణ సచివాలయ గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు, పార్టీ కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో 86 శాతం మందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 95 శాతం పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రెండేళ్ల పాటు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నూతన రహదారుల నిర్మాణం, రిజర్వాయర్లు, మౌలిక వసతుల కల్పన, అర్బన్ హెల్త్ సెంటర్లు, నాడు–నేడు, జగనన్న ఇళ్లు, తాగునీటి పథకాలు తదితర అభివృద్ధి పనులకు రూ.6 వేల కోట్ల దాకా ఖర్చు చేయడం జరిగిందన్నారు.

1వ తేదీ నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్'

నవంబర్ 1వ తేదీ 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సచివాలయ, మండల కన్వీనర్లు, గృహసారథులు, జగనన్న అందించిన సంక్షేమ పథకాలను డోర్ టూ డోర్ అందించే కార్యక్రమం, సచివాలయాల్లో ఒకరోజు నిద్రచేసి ఆ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పార్టీ కార్యవర్గం అంతా సమష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మెన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, ఎంపీపీ గిరక రమాదేవి, వైస్ ఎంపీపీలు రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చెన్నకృష్ణారెడ్డి, శాప్ డైరెక్టర్ బుచ్చిరెడ్డిగారి ఓబిరెడ్డి, పట్టణ కన్వీనర్ నీలూరి ప్రకాష్, సచివాలయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

నల్లమాడ: మూలప్పగారిపల్లి, మసకవంకపల్లి, కురుమాల గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

శ్మశాన వాటికకు స్థల పరిశీలన

బత్తలపల్లి: మండల కేంద్రంలోని తాడిపత్రికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న స్థలాన్ని శ్మశాన వాటిక కోసం గురువారం తహసీల్దార్ యుగేశ్వరిదేవి, వీఆర్‌ఓ రాణాప్రతాప్ పరిశీలించారు. బత్తలపల్లి–తాడిపత్రి ప్రధాన రహదారిని విస్తరించినప్పుడు శ్మశాన వాటిక కనుమరుగవుతుంది. మృతి చెందిన వారిని ఖననం చేయడానికి ఇబ్బందులు తలెత్తుతాయని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, మాల్యవంతం కుళ్లాయప్ప, కుమ్మర వెంకటరమణ తహసీల్దార్‌కు విన్నవించారు. బత్తలపల్లిలో స్థలాన్ని పరిశీలించి కొత్తగా శ్మశాన వాటికకు స్థలాన్ని కేటాయిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

వేరుశనగలో పంటకోత ప్రయోగం

నల్లమాడ: మండలంలోని కురుమాల రెవెన్యూ పొలం సర్వే నంబర్. 294–ఈలో రైతు రామచంద్ర సాగు చేసిన వేరుశనగ పంటలో గురువారం పంటకోత ప్రయోగం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సుమతి తెలిపారు. 5 X5 విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 5.150 కిలోల దిగుబడి వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి రమేష్, మండల వ్యవసాయాధికారి సుమతి, ఏఎస్‌ఓ హర్షవర్ధన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడికి విరాళం

బత్తలపల్లి: మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఉన్న పెద్దమ్మ గుడికి ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు సతీమణి, జెడ్పీటీసీ కోటి సుధ రూ.10 వేల విరాళాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డిని విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న మర్రిమాకులపల్లి గ్రామస్తులు

తాడిమర్రి: చిత్రావతి ముంపు గ్రామాలైన మర్రిమాకులపల్లి, చిన్నచిగుళ్లరేవు అభివృద్ధికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విశేష కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని మర్రిమాకులపల్లి గ్రామస్తులు హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మేదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మేదిరెడ్డి శంకర్ రెడ్డి, ఎం.రవీంద్రారెడ్డి, బీ.శ్రీనివాసులు తదితరులతో కలసి గురువారం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన మర్రిమాకులపల్లి, చిన్నచిగుళ్లరేవు గ్రామాల ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించిందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామంలో రూ.50 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల నిర్మించారన్నారు. అలాగే సీసీ రోడ్లను సైతం నిర్మించారని తెలిపారు. గ్రామ పంచాయతీ ఏర్పాటుకు ఎమ్మెల్యే 2023 ఫిబ్రవరి 1న డీపీఓకు వినతిపత్రం ఇచ్చారన్నారు. ఆ మేరకు అధికారులు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి, గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు ఏర్పాటు చేశారన్నారు. ఇది తెలుసు కోకుండా కొందరు టీడీపీ కార్యకర్తలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామాల అభివృద్ధిని ఒక ప్రజా ప్రతినిధి అడ్డుకుంటున్నారని విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో ఇళ్లు నిర్మించుకోకుండా అనంతపురంలో ఇళ్లు నిర్మించుకున్న కొందరు గ్రామస్తులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ఎస్సీ కాలనీలో కనీసం ఒక బోరు వేసి తాగునీటి సౌకర్యం కూడా కల్పించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఎస్సీ కాలనీలో మూడుబోర్లు వేసి ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎం.నాగేంద్ర రెడ్డి, ఎం.నాగభూషణం, సీ.వీరనారప్ప, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

రేపు చిన్నకుళ్లాయి స్వామి ఉరుసు

ఎన్పీకుంట: మండల పరిధిలోని వెలిచలమల గ్రామంలో శనివారం చిన్నకుళ్లాయి స్వామి ఉరుసు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు పేట బావి వద్ద నుంచి వివిధ ప్రదర్శనలు, మేళతాళాలతో పీరు కుదుటకు వచ్చుట, మధ్యాహ్నం 3 గంటలకు పానకం దుత్తల ఊరేగింపు, చెక్కభజనలు, రాత్రి 8 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 9 గంటల నుంచి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు స్వామి అగ్నిగుండ ప్రవేశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి అన్నప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు.

ఉత్సాహంగా రంగోలి పోటీలు



గాండ్లపెంట: బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఆర్డీటీ సిబ్బంది

గాండ్లపెంట: స్థానిక ఆర్డీటీ ఏరియా కార్యాలయంలో గాండ్లపెంట, ఎన్పీకుంట మండలాల్లో సంస్థ సంఘం బడుల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు గురువారం రంగోలి పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రంగోలిలో మోహిత, బంకమట్టి నమూనాలో తిరుమలేష్, న్యాచురల్ కొలేజ్‌లో జోష్నాప్రియ, చేతిరాతలో హర్షిత, పెయింటింగ్‌లో రవితేజ బహుమతులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఆర్డీ శాంతమ్మ, డైరెక్టర్ దాదా, ఏటీఎల్ కృష్ణ, ఎస్‌టీఎల్ వనజ, సీటీలు, సీబీటీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆర్ట్ ఫెస్టివల్..

నల్లమాడ: ఆర్డీటీ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆర్ట్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. ఏరియా పరిధిలోని నల్లమాడ, ఓడీ చెరువు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ముగ్గుల పోటీలు, పిక్చర్ పెయింటింగ్, చేతిరాత, పేపర్ కటింగ్ తదితర పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వేమనారాయణ, ఏటీఎల్ వన్నూరుస్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అనసూయ, షబ్బీర్, శ్రీవాణి, ఆర్డీటీ ఏరియా సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి బాబు

మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం

బత్తలపల్లి/ప్రశాంతి నిలయం/తనకల్లు: జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ–పర్యావరణ శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పీవీ సిద్దారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

సంక్షిప్త సమాచారం

పర్యాటకశాఖ అధికారికి అభినందన



జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగేశ్వరరెడ్డిని అభినందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగేశ్వరరెడ్డిని కలెక్టర్ అరుణ్‌బాబు గురువారం అభినందించారు.కలెక్టరేట్‌లో ఆయనకు వచ్చిన మెమొంటో, ప్రశంసాపత్రాన్ని పరిశీలించారు. పర్యాటక రంగంలో శ్రీసత్యసాయి జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అన్ని పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలన్నారు.

విద్యుత్‌శాఖ ఈఈగా లక్ష్మీనరసింహారెడ్డి

ధర్మవరం అర్బన్: ధర్మవరం నూతన విద్యుత్‌శాఖ ఈఈగా లక్ష్మీనరసింహారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈఈగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనరసింహారెడ్డిని విద్యుత్‌శాఖ ఏఈలు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన విద్యుత్ సమస్యలు, ప్రజలు సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఈఈ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రి భవన పరిశీలన

తలుపుల: మండల కేంద్రంలో రూ.1.88 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని గురువారం క్వాలిటీ కంట్రోల్ డీఈలు శ్రీనివాసులు, శైలజ పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలపై ఆరా తీశారు. భవన నిర్మాణ పనుల్లో కొలతలు, నాణ్యత ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన పూర్తి చేసినందుకు కాంట్రాక్టర్ పురుషోత్తంరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో జేఈలు శ్రీనివాసులు, మధు పాల్గొన్నారు.

టెండర్లపై అవగాహన సదస్సు

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఆర్టీసీ డిపోలో గురువారం ఆర్టీసీ డీఎం మోతిలాల్‌నాయక్ టెండర్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో వ్యాపారానికి అనువుగా ఉన్న దుకాణాలకు వ్యాపారులు టెండర్లు వేసుకోవాలని తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు ధర్మవరం ఆర్టీసీ డిపో కార్యాలయంలో టెండరు ఫారాలు రూ.885 చెల్లించి తీసుకోవాలని సూచించారు. 26వ తేదీ పుట్టపర్తిలోని జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలోని టెండరు బాక్సులో టెండర్లు వేయాలని సూచించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లచెరువు: మండల కేంద్రంలోని సచివాలయం–2 పరిధిలో వివిధ కారణాలతో ఖాళీగా ఏర్పడిన వలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ శకుంతల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసైన బీసీ జనరల్ వారు ఈనెల 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రూ.10 వేల ఆర్థికసాయం

కనగానపల్లి: రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను పోగొట్టుకొని అనాథలుగా మారిన లావణ్య, లోకేష్ చదువుకోసం సహాయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. దాత సొసైటీ డాక్టర్ ముత్యాలప్ప, మాలమహానాడు జేఏసీ నాయకులు ఓబులేసు, సుగమంచి శ్రీనివాసులు, నాగప్ప పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావొద్దు

పుట్టపర్తి టౌన్: యువత, విద్యార్థులు మత్తుకు బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని సెబ్ సీఐ సుబ్బారెడ్డి సూచించారు. గురువారం పెనుకొండలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయిస్తే 14500 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆదిషేషారెడ్డి, ఎస్‌ఐలు రెహానా బేగం, జబీవుల్లా పాల్గొన్నారు.

మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ రూములకు రేపు బహిరంగ వేలం

ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో నూతనంగా నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని రూములకు ఈనెల 21వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ బండి శేషన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడ్‌విల్ పద్ధతిపై నిర్మిస్తున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లోని 3, 5, 7, 9, 15 నంబరు గల రూములకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు రెవెన్యూ విభాగంలో సంప్రదించాలన్నారు.

నష్ట పరిహారం అందించాలి

తాడిమర్రి: వర్షాభావంతో పండ్లతోటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకుడు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులతో కలసి గురువారం ఆయన మేడిమాకులపల్లి వద్ద దానిమ్మ తోటలను పరిశీలించారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు వట్టిపోవడంతో దానిమ్మ, చీనీ, మామిడి తదితర పండ్లతోటలు ఎండిపోయినట్లు తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మారుతి, ఫక్రొద్దీన్, సీఐటీయూ నాయకులు పోతలయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'



చెన్నేకొత్తపల్లి మండలం ఓబుళంపల్లిలో హెల్త్ కిట్లను అందజేస్తున్న దృశ్యం



తాడిమర్రి మండలం దాడితోటలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న వైద్యురాలు

నల్లచెరువు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంగా మారిందని పార్టీ మండల కన్వీనర్ హైదర్‌వలి అన్నారు. మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి పంచాయతీలో గురువారం వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. 560 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శకుంతల, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎంపీటీసీ జొన్నా సుజాత, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, వైద్యాధికారులు ఐనుద్దీన్, నాగార్జునరెడ్డి, మణి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని డి.చెర్లోపల్లి విలేజ్ క్లినిక్‌లో సర్పంచులు గుజ్జల రమాదేవి, ప్రభాకరరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఈఓఆర్డీ దివాకర్, సీఎస్‌డీటీ శారద, వైఎస్సార్‌సీపీ నాయకులు గుజ్జల ముసలయ్య, గుజ్జల నారాయణస్వామి, రమణానాయక్ పాల్గొన్నారు.

తలుపుల: మండలంలోని కుర్లి గ్రామంలో ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, వైద్యాధికారులు మున్వర్‌బాషా, సల్మా ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ రకాల మందులను ఎంపీపీ రఫీనాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ మహమ్మద్ పీర్, వలి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలోని దాడితోటలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు జ్యోతిర్మయి, ఆస్మా, విజయకుమారి తదితర వైద్య సిబ్బంది 451 మందికి వైద్య చికిత్సలు అందించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రూపేష్‌రెడ్డి సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండలంలోని 10 సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించిందని మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు కొత్తరంగారెడ్డి, సర్పంచ్ దిల్షాద్ పేర్కొన్నారు. ధనియానిచెరువు, వంకమద్ది పంచాయితీలకు సంబంధించిన సుమారు 405 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు న్యూట్రీషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్‌వర్ధన్, డాక్టర్ శిరీష, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి సచివాలయం–2 పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డా. ప్రమీల, వినోద్ కుమార్, కావ్య, బాబాఫకృద్దీన్ తదితరులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ శాంతాబాయి, ఎంపీటీసీ పుల్లయ్య, వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ, ఎంపీడీఓ అంజనప్ప పాల్గొన్నారు.

కనగానపల్లి: ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు ఆరోగ్య రక్ష లభిస్తోందని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. నరసంపల్లి సచివాలయం వద్ద 294 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అనిల్‌కుమార్, ఎంపీహెచ్‌ఈఓ మనోహర్, హెల్త్‌సూపర్‌వైజర్ శ్రీనివాసులు, కన్వీనర్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. మండలంలోని ఓబుళంపల్లిలో ఎన్ఎస్ గేట్ పీహెచ్‌సి వైద్యులు ఉదయ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, రోగులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, సింగిల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, సర్పంచులు చెన్నారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



నల్లచెరువులో మీనాక్షి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి



ధర్మవరం పట్టణంలో ధనలక్ష్మీ దేవి అలంకరణలో చౌడేశ్వరి దేవి



కొత్తచెరువులో మహాచండీ అలంకరణలో పెద్దమ్మ

జగన్మాతకు భక్త నీరాజనం

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రులను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. నాలుగో రోజు ఆలయాల్లో అమ్మవార్లు మహాచండీ, ధనలక్ష్మీదేవి తదితర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివెళ్లి అమ్మవార్లను దర్శించుకున్నారు.

– సాక్షినెట్‌వర్క్: